

# కరెంట్ మీటర్

మీ జోష్.. ఓకేనా?

**1** కేవలం 25.66 సెకన్లలోనే ముక్కుతో ఇంగ్లిష్ వర్ణమాలను టైప్ చేసి ఓ వ్యక్తి గిన్నిస్ రికార్డు సృష్టించాడు. ఆ 'టైపింగ్ మ్యాన్ ఆఫ్ ఇండియా' ఎవరు?

**2** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ (ఐఐఐఈ) సంస్థ ఇచ్చే 'పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు - 2024'కు ఎంపికైన సింగరేణి సంస్థ సీఎండీ ఎవరు?

**3** ఉత్తర అమెరికా దేశమైన మెక్సికోలో అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికల్లో తొలిసారిగా ఓ మహిళ విజయం సాధించారు. అధికార మొరెనా పార్టీకి చెందిన ఆ నాయకురాలి పేరేంటి?

**4** అమెరికాలో జరిగిన స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్ బీ—2024 పోటీల్లో తెలంగాణకు చెందిన భారతీయ అమెరికన్ బాలుడు విజేతగా నిలిచాడు. ఆ అబ్బాయి పేరేంటి?

**5** చిన్న ఉపగ్రహాలు, 300 కిలోల నుంచి 700 కిలోల పేలోడ్లకు ఉద్దేశించిన అగ్నిబాణ్ రాకెట్‌ను శ్రీహరికోట సతీశ్‌ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి మే 30న విజయవంతంగా ప్రయోగించారు. ప్రపంచంలోనే తొలి త్రీ-డీ ప్రింటెడ్ రాకెట్ అయిన దీన్ని ఏ సంస్థ రూపొందించింది?

**6** ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్. ఇక్కడ ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల సంఘం పాత్ర నిజంగానే ప్రశంసనీయం. అయితే, ఓ ప్రధాన ఎన్నికల కమిషనర్ జీవితకథను సినిమాగా తీయనున్నట్టు వార్తలు వచ్చాయి. ఆయన ఎవరు?

**7** సాధారణంగా కృత్రిమ ఉపగ్రహాలను వివిధ రకాల లోహాలతో తయారుచేస్తారు. కానీ ఇటీవల ఓ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు చెక్కతో ఒక బుల్లి ఉపగ్రహాన్ని రూపొందించారు. అది ఏ విశ్వవిద్యాలయం?

**8** అతిచిన్న వయసులోనే ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం అందుకున్న వ్యక్తిగా మలాలా యూసఫ్‌జాయ్ చరిత్ర సృష్టించారు. ఆమె ఓ బ్రిటిష్ టెలివిజన్ సిరీస్‌లో నటిస్తున్నది. ఆ కార్యక్రమం ఏది?

**9** అస్సాంకు చెందిన ఓ క్రికెట్ క్రీడాకారిణి భారత జట్టుకు ఎంపిక య్యారు. ఈశాన్య భారతదేశం నుంచి భారత మహిళల క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న తొలి క్రీడాకారిణిగా వార్తల్లో నిలిచిన ఆమె ఎవరు?

**10** ముస్లిం మెజారిటీ దేశమైన పాకిస్థాన్‌లో ఓ మైనారిటీ మహిళ తొలిసారిగా బ్రిగేడియర్‌గా పదోన్నతి పొందారు. క్రైస్తవ మతానికి చెందిన ఆమె ఎవరు?























### జవాబులు

1. వినోద్ కుమార్ చౌధురి
2. ఎన్.బలరాం
3. క్లాడియా షీన్‌బామ్
4. బృహత్ సోమ (12)
5. అగ్నికుల్ కాస్మోస్
6. తొలి ప్రధాన ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్
7. జపాన్‌లోని క్యోటో విశ్వవిద్యాలయం
8. వీ ఆర్ లేడీ పార్ట్స్
9. ఉమా ఛెత్రి
10. డాక్టర్ హెలెన్ మేరీ రాబర్ట్స్